జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం | 25 | జనవరి | 2025 ◆ పేజీలు : 6

## అర్హుల వివరాలు ఆన్ లైన్ లో పకడ్బందీగా నమోదు చేయాలి

ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి, ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



2 లో...




# తెలంగాణ అభివృద్ధికి... అండగా ఉంటాం...

- రాష్ట్రానికి రావాల్సిన వాటా కంటే ఎక్కువే ఇండ్లను మంజూరు చేస్తాం...
- కరీంనగర్ డంప్ యార్డ్ సమస్య పరిష్కరిస్తాం...
- ఇందుకు అవసరమైన నిధులను కేంద్రమే ఇస్తుంది...
- కరీంనగర్ అంటేనే ధైర్యం...
- ఈ మట్టిలో ఏ మహత్తు ఉందో నాకు తెలియదు
- ఎన్నో పోరాటాలకు...నిత్య చైతన్యాలకు..
- ఎందరో త్యాగజనులకు పురిటి గడ్డ
- కష్టపడి పనిచేస్తున్న బండి సంజయ్ ను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా...
- కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్

*కరీంనగర్ బ్యూరో, జనవరి 24, (ప్రజాజ్యోతి)*

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని, రాష్ట్రానికి రావాల్సిన వాటా కంటే ఎక్కువ ఇండ్లను మంజూరు చేస్తామని కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ వెల్లడించారు. కరీంనగర్‌లో డంప్ యార్డ్ ను ఎత్తేస్తామని, ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు అవసరమైన నిధులను కేంద్రమే ఇస్తుందని పేర్కొన్నారు. కరీంనగర్ పౌరులారా నమస్తే.. అంటూ తెలుగులో ప్రసంగించిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ప్రజలు ఆకట్టుకునే రీతిలో ప్రసంగించడం విశేషం. శుక్రవారం కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ మరో కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు, కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి కరీంనగర్‌లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఆర్ట్స్ కాలేజీ మైదానంలోని మల్టీపర్పస్ పార్కు, కుమ్మర్వాడీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిజిటల్ తరగతి గదులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ తో అనుబంధ పనులు, హౌసింగ్ బోర్డ్ కాలనీలో రూ.18 కోట్ల వ్యయంతో నిర్మించిన 24 గంటల మంచినీటి సరఫరా కేంద్రాన్ని

మిగతా 2 లో...





# భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో, జనవరి 24 ప్రజాజ్యోతి:*

జగిత్యాల లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ, 24 గంటల తాగునీటి పథకం ప్రారంభానికి శుక్రవారం విచ్చేసిన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ

మిగతా 2 లో...



# అంతర్జాతీయ సహకార సంవత్సర ప్రారంభోత్సవ కార్యక్రమం..




5 లో..

## అర్హుల వివరాలు ఆన్ లైన్ లో పకడ్బందీగా నమోదు చేయాలి



*సుల్తానాబాద్, జనవరి 24, (ప్రజాజ్యోతి)*

సుల్తానాబాద్ ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి, ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న గైనిక్ రూమ్, జనరల్ వర్డ్, ఓపి రూమ్స్, ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు. టి – హబ్ కు ప్రతి రోజు ఎన్ని శాంపిల్స్ పంపుతున్నారు, ఫలితాలు ఎంత సేపటిలో వస్తున్నాయి వాటి వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఓపి సమయాల్లో వైద్యులు ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రికి వచ్చే సిబ్బందికి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. సుల్తానాబాద్ ఆసుపత్రి పరిధిలోని కొలనూరు, ఎలిగేడు, గర్రెపల్లి, జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కన్వర్జెన్స్ సమావేశాన్ని నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలని, ఆసుపత్రి ప్రాంగణం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మండలంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించి, జనవరి 26 నుంచి అమలయ్యే నూతన పథకాల లబ్ధిదారుల వివరాలు ఆన్ లైన్ ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. ఆన్ లైన్ లో వివరాల నమోదు ఎటువంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని అన్నారు. గ్రామసభల ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి అర్హత ఉంటే పథకాల లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక జాబితాలో వచ్చిన అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ని అర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద కలిసి పుష్ప గుచ్చం అందజేసి, జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులు కోసం వినతి పత్రాన్ని అందజేశారు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అంతకు ముందు కరీంనగర్ కి చేరుకున్న ఎమ్మెల్యే తెలంగాణ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ మరియు ఎంపీ బండి సంజయ్ కుమార్ లను మర్యాదపూర్వకంగా కలిశారు . జగిత్యాల ఎమ్మెల్యే కేంద్రమంత్రికి వినతిపత్రంలో ఇచ్చిన అంశాలు.. జగిత్యాల పట్టణం జిల్లా ప్రధాన కార్యాలయంగా ఏర్పడిందని, 1.3 లక్షలకు పైగా జనాభా ఉందని,జగిత్యాల జిల్లా కేంద్రం 5 జిల్లాలకు కేంద్రీకృత నగరం, కాబట్టి అనేక జిల్లాల నుండి చాలా మంది ప్రజలు విద్య, వైద్య చికిత్స కోసం ఇక్కడికి వస్తారని, జగిత్యాల పట్టణ ప్రస్తుత డ్రైనేజీ వ్యవస్థ చాలా పాతదనీ, , ఇది రోజువారీ మురుగునీటి సరఫరా తీర్చలేని స్థితిలో ఉందనీ, దీని కారణంగా చెరువులు , నీటి వనరులు కలుషితమవుతున్నాయనీ ,కాబట్టి, ప్రస్తుత అవసరాలను తీర్చడానికి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ చాలా అవసరం ఉందనీ,అమృత్ సిటీ లేదా స్మార్ట్ సిటీ పథకాల కింద జగిత్యాల పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ మరియు ఎస్టీపీ మురుగునీటి శుద్ధి కర్మాగారాన్ని ఇతర సౌకర్యాలతో పాటు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.

# తెలంగాణ అభివృద్ధికి అండగా ఉంటాం...

(మొదటి పేజీ తరువాయి...)

కేంద్ర మంత్రి కట్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి కట్టర్ ప్రసంగించారు. కరీంనగర్ అంటేనే ధైర్యమని, ఈ మట్టిలో ఏ మహత్తు ఉందో తనకు తెలియదని పేర్కొన్నారు. ఎన్నో పోరాటాలకు...నిత్య చైతన్యాలకు..ఎందరో త్యాగాలకు పురిటి గడ్డ ఈ కరీంనగర్ నేల అని కొనియాడారు. నిరంతరం కష్టపడి పనిచేస్తున్న బండి సంజయ్ ను మనస్ఫూర్తిగా కేంద్ర మంత్రి అభినందించారు. పవిత్రమైన గోదావరి ప్రవహించే నేల కరీంనగర్లో ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. పవిత్రమైన ఆలయాలున్నా ఆధ్యాత్మిక భూమి, గొప్ప సంస్కృతి, చరిత్ర కలిగిన జిల్లా కరీంనగర్ అని తెలిపారు. విద్యుత్ విషయంలో తెలంగాణకు అన్ని విధాలా సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, దేశంలోనే సుసంపన్నమైన రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భావించిందని వెల్లడించారు. దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ ఉమ్మడి జిల్లాలోనే ఉండడం గొప్ప విషయమని, తన చేతుల మీదుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించే అవకాశం కల్పించినందుకు కేంద్ర మంత్రి కట్టర్ బండి సంజయ్ కు ధన్యవాదాలు చెప్పారు. కరీంనగర్ ప్రజలు నిత్యం ఉత్సాహంతో కనిపిస్తారని, బండి సంజయ్‌ను చూస్తే ఇదే తెలుస్తుందని పేర్కొన్నారు.

## మూసీ నది ప్రక్షాళనకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలి..

**హైదరాబాదులో మెట్రో విస్తరణకు కేంద్రం చేయూతనందించాలి..**

**రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అన్ని రకాలుగా కేంద్ర ప్రభుత్వం సహకరించాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇందుకు రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. కేంద్ర గృహ నిర్మాణ పట్టణ వివరాల శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి కరీంనగర్లో జరిగిన వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ లో జరిగిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మూసీ నది ప్రక్షాళనకు కేంద్రమంత్రి మనోహర్లాల్ కట్టర్ కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో లక్షలాదిమంది ప్రజలు దుర్భరమైన జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. మూసీ నదిని ప్రక్షాళన చేసి అక్కడ నివసించే లక్షలాదిమంది ప్రజలకు మెరుగైన జీవన విధానం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నదని చెప్పారు. గతంలో కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో హైదరాబాద్ నగరంలో 69 కిలోమీటర్ల పాటు మెట్రో లైన్ ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. మెట్రో లైన్ మరింత విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని, ఇందులో భాగంగా మరో 75 కిలోమీటర్ల పాటు మెట్రో లైన్ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరించాలని విన్నవించారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తో పాటు కరీంనగర్, వరంగల్, ఖమ్మం నగరాల్లో ప్రజలకు మరింత మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించిందని, ఇందులో అత్యధికంగా దాదాపు 81.60 లక్షల దరఖాస్తులు ఇళ్ల కోసమే ప్రజలు చేసుకున్నారని పేర్కొన్నారు. ఇందులో పట్టణ ప్రాంతాల నుంచి ఇండ్ల నిర్మాణం కోసం దాదాపు 65 లక్షల దరఖాస్తులు వచ్చాయని మంత్రి పొంగులేటి తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం గురించి పట్టించుకోలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 8 శాతం ఇండ్లకు సంబంధించిన వాటా రావాల్సి ఉండగా కేవలం 0.7 వాటా ఇళ్లను మాత్రమే సాధించారని పేర్కొన్నారు. రాష్ట్రానికి రావలసిన 8 శాతం వాటా ప్రకారం ఇండ్లను తెలంగాణ రాష్ట్రానికి మంజూరు చేయాలని కేంద్ర మంత్రులను కోరారు.

## కరీంనగర్ సమగ్రాభివృద్ధికి కంకణం కట్టుకున్నా..



**రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తాం.. నాకు, పొన్నం ప్రభాకర్, గంగుల కమలాకర్ మధ్య ఎలాంటి విబేధాల్లేవు.. రాజకీయాలను, జెండా, సొంత ఎజెండాలను పక్కనపెట్టాలని కోరుతున్నా.. కరీంనగర్ లో పుట్టిన బిడ్డగా, మానేరు నీరు తాగిన వ్యక్తిగా చెబుతున్నా.. కరీంనగర్‌ను అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యం.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్..**

కరీంనగర్ సమగ్రాభివృద్ధికి కంకణం కట్టుకున్నానని, రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులందరం కలిసికట్టుగా పనిచేస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. హౌసింగ్ బోర్డులో జరిగిన సభలో బండి సంజయ్ మాట్లాడారు. తనకు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మధ్య ఎలాంటి విబేధాల్లేవని స్పష్టం చేశారు. రాజకీయాలను, జెండా, సొంత ఎజెండాలను పక్కనపెట్టాలని కోరుతున్నానని పేర్కొన్నారు. కరీంనగర్ లో పుట్టిన బిడ్డగా, మానేరు నీరు తాగిన వ్యక్తిగా చెబుతున్నా, కరీంనగర్‌ను అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ పేదరికం నుంచి వచ్చిన వ్యక్తి అని, కట్టర్ తండ్రి కిరాణా షాపు నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించారని చెప్పారు. కష్టపడి ఎదిగి కట్టర్ కేంద్ర మంతి స్థాయికి ఎదగడం ఎంతో గొప్పతనమని పేర్కొన్నారు. అంతటి గొప్ప వ్యక్తి కరీంనగర్ రావడం మనందరి అదృష్టమని తెలిపారు. కరీంనగర్ లోని 4 వేల ఇండ్లకు నిరంతరాయంగా 24 గంటలపాటు నీళ్లందించడం గర్వకారణమన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా కరీంనగర్ లో ఇరవై నాలుగు గంటలు నీటి సరఫరా చేస్తున్నామని చెప్పారు. కరీంనగర్ సిటీ మొత్తానికి 24 గంటల పాటు తాగునీళ్లందించేందుకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నుంచి సాయం చేయాలని కోరారు. కరీంనగర్ లో డంప్ యార్డ్ తో ప్రజలు అల్లాడుతున్నాని, డంప్ యార్డు సమస్య నుంచి కరీంనగర్ ప్రజలకు విముక్తి కల్పించాలని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే కొట్లాడి సాధించానని చెప్పారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాద్ స్కీంలో చేరుస్తున్నామని, కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్ లో చేరుస్తామని తెలిపారు. సిరిసిల్ల, వంగర ప్రాంతాల్లో నవోదయ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నామని కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ 10 ఏళ్లలో తెలంగాణకు 12 లక్షల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. రోడ్ల కోసమే లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, రాష్ట్రంలోని 32 జిల్లాల్లో జాతీయ రహదారులను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు.

## కరీంనగర్ జిల్లాను నెంబర్ వన్ గా తీర్చిదిద్దుదాం..

**ఇందుకు ఉత్సాహంగా పని చేస్తున్నా..**

**రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలో ఎన్నోసార్లు మంత్రులను కలిశా..**

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ జిల్లా అభివృద్ధిలో నెంబర్ వన్ ఉండేందుకు అందరూ సహకరించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. కరీంనగర్ డంప్ యార్డ్ సమస్య పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం కూడా సహకరిస్తుందని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా అభివృద్ధికి ఉత్సాహంగా తాను పని చేస్తున్నానని, రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలో ఎన్నోసార్లు మంత్రులను కలిశానని వెల్లడించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీగా ఎంపికైనప్పటికీ గతంలో నిధులు మంజూరు కాలేదన్నారు.2019 తర్వాత బండి సంజయ్ సహకారంతో 400 కోట్ల రూపాయల నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులతో పాటు, కార్యకర్తలు,టిఆర్ఎస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్ సిఎల్ కార్మికులకు తీవ్ర అన్యాయం

**పట్టించుకోని యాజమాన్యం**

**ఫిబ్రవరి 10న చలో ఢిల్లీ**

**ఆర్ ఎఫ్ సి ఎల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు అంబటి**




*గోదావరిఖని , జనవరి 24 (ప్రజాజ్యోతి)*

ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం,కాంట్రాక్టర్ వైఖరి వల్ల కాంట్రాక్టు కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆర్ ఎఫ్ సి ఎల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు అంబటి నరేష్ ఆరోపించారు శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతులకు యూరియా సరఫరా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న యాజమాన్యం అందుకు కారణమైన కార్మికులను తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తుందని,కనీస సంక్షేమాన్ని కూడా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.పిఎఫ్ ఈఎస్ఐ ఇవ్వకుండా వేతనాల్లో అన్యాయంగా కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పీస్ రేటు అని చెప్పిన కాంట్రాక్టర్ పిఎఫ్ పేరుతో వేతనంలో కోత విధించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.గ్యాస్ వల్ల గతంలో కొందరు కార్మికులు మృతి చెందారని,ఇటీవల కూడా అనారోగ్యం పాలయ్యారని వాపోయారు.సంస్థకు సంబంధించిన ఇద్దరు అధికారులు అవినీతి వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,కాంట్రాక్టర్ తో కుమ్మక్కై కార్మికులను గోస పెడుతున్నారనీ ఆక్షేపించారు. కార్మికులపై పరిభారం పెంచి శ్రమదోపిడికి గురి చేస్తున్నారని, అడిగితే బీహార్ కార్మికులతో పని చేయించుకుంటామని బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు.ఈ విషయంలో పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు దీనిపక్షంలో ఫిబ్రవరి 10న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టినట్లు చెప్పారు.ఈ సందర్భంగా ఢిల్లీలోని ఆర్ ఎఫ్ ఎల్ హెడ్ ఆఫీస్ ను ముట్టడించనున్నట్లు హెచ్చరించారు. ఈ సందర్భంగా కరపత్రాలను విడుదల చేశారు.విలేకరుల ఈ సమావేశంలో కార్మికులు సతీష్, రూపేష్, శ్రీను,సురేష్,హరీష్,శ్రావణ్, ప్రవీణ్, రాకేష్ పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కార్యక్రమానికి తరలి వెళ్లిన బిజెపి నాయకులు



*చొప్పదండి, జనవరి 24 (ప్రజా జ్యోతి):*

కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో భాగంగా హౌజింగ్ బోర్డ్ కాలనీకి విచ్చేస్తున్న కేంద్ర అర్బన్ డెవలప్మెంట్ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ అధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, మాజీ పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండేటి శివశంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల మల్లేష్, సమరసింహ రెడ్డి, పట్టణ నాయకులు జిట్ట కుమార్, రామకృష్ణ, చల్ల అనూష్, కళ్యాణ్, ప్రశాంత్, ఆదిత్యా, పవన్, సాగర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

**ఎక్సైజ్ ఎస్ఐ విజయభాస్కర్**



*కరీంనగర్ క్రైం,జనవరి 24,(ప్రజాజ్యోతి):*

యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ ఎస్ ఐ విజయభాస్కర్ సూచించారు.గురువారం చామనపల్లిలో జడ్.పి.హెచ్.ఎస్ లో మత్తు పదార్థాల పై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ విజయభాస్కర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వలన మానసికంగా, శారీరకంగా,ఆర్థికంగా సామాజికంగా ఎదురయ్యే ఇబ్బందులను విద్యార్థుల కు వివరించి వారి భవిష్యత్తు కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిపిఓ పర్వీన్, నషాముక్త్ భారత్ కోఆర్డినేటర్ మాలతి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఎక్సైజ్ సిబ్బంది స్వప్న,రమాదేవి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆసరాగా బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ

*కొడకండ్ల / జనగామ, జనవరి 24 (ప్రజాజ్యోతి):*

మండలంలోని నర్సింగాపురం గ్రామానికి చెందిన దండెంపెల్లి స్వరూప (50), ఇటీవల అనారోగ్యానికి గుర్రై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో మరణించగా వారి ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ వారు శుక్రవారం సొసైటీ అధ్యక్షుడు పెద్దపూడి ప్రసన్నకుమార్, ఉపాధ్యక్షుడు షేక్ అక్బర్, ఉపాధ్యక్షురాలు నర్మెట మమతా రాణి, ప్రధాన కార్యదర్శి చిలుసాని రవి, చెరకు సంధ్యారాణి, ఎరుకలి రాజు, మేడుదుల అశోక్, పసునూరి అరుణ్ గోపాల్, సంస్థ ప్రతినిధులు నరసింగాపురంలోని వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఆపద కాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీకి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## గీర్వాణి పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం



*చొప్పదండి ,జనవరి 24 ( ప్రజా జ్యోతి ):*

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో జాతీయ బాలికల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ హక్కులు, ఆరోగ్యం, విద్యా ,సామాజిక ఎదుగుదలపై అవగాహన కల్పించడం జాతీయ బాలికల దినోత్సవం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఇందిరాగాంధీ మొదటిసారి ప్రధానమంత్రిగా జనవరి 24న ప్రమాణ స్వీకారం చేసిన రోజుకు గుర్తుగా ఈ దినోత్సవం జరుపుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్ ఉపాధ్యాయులు సుమలత, సిరిచందన, కీర్తి ప్రియ ,అక్షయ, హైమావతి, సంజన, అనూష, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకి బిజెపి నాయకులు ఘననివాళి



*సుల్తానాబాద్, జనవరి 24 ( ప్రజా జ్యోతి ):*

భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ అధ్వర్యంలో బీసీ నాయకులు పెద్దపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కీ.శె. బిరుదు రాజమల్లు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం రాజమల్లు చేసిన సేవలను జ్ఞాపకం గుర్తు చేశారు, ఆర్థికంగా, రాజకీయంగా కష్ట నష్టాలను తట్టుకొని పెద్దపల్లి చరిత్రలో బీసీ నాయకులు పోరాడిన విధానం, తెగింపును సుల్తానాబాద్ కు పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన తీరును యువకులు భవిష్యత్తు తరాలు ఆదర్శంగా తీసుకొవలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ , ఎనగందుల సతీష్, గజభింకర్ పవన్, చిట్టవేనీ సదయ్య, కందునూరి కుమార్, కొల్లూరి సంతోష్, శేకర్ మాస్టర్, మేండ శంకరయ్య, వేముల శ్రీనివాస్, దేశెట్టి సాయి కుమార్ లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పాఠశాలకు స్మార్ట్ టీవీ బహూకరణ

*ధర్మపురి (జనవరి 24)ప్రజా జ్యోతి :*

ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని న్యూ హరిజన వాడలో గల అంగన్వాడీ కేంద్రానికి కేంద్ర అంగన్వాడి కార్యకర్త (టీచర్) జె మాధవీలత విజ్ఞప్తి మేరకు, అంగన్వాడీ కేంద్రానికి, ధర్మపురికి చెందిన రాష్ట్ర బిజెపి నాయకుడు, దాత దామెర రామ్ సుధాకర్ 25 వేల రూపాయల ఆర్థిక సహకారంతో కొనుగోలు చేసినా స్మార్ట్ టీవీని, సీడీపీఓ వాణిశ్రీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ శైలజ, స్టూడెంట్ అడాప్షన్ ప్రోగ్రాం కన్వీనర్ డా. గొల్లపెల్లి గణేశ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కనకతార, ఉపాధ్యాయలు బుగ్గారపు హరీష్, సరిత, ఆయా మల్లమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్మార్ట్ టీవీ కొనుగోలుకు సహకరించిన దాతకు కృతజ్ఞతలు తెలిపారు.



## జగిత్యాల పట్టణ పురపాలక సంఘము కౌన్సిలర్ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల , జనవరి24, (ప్రజాజ్యోతి)*



జగిత్యాల పట్టణ టౌన్ హాల్ లో జగిత్యాల పురపాలక సంఘం కౌన్సిల్ సభ్యుల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా కౌన్సిలర్ సభ్యులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొని సభ్యులను సత్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి,చైర్మేన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కమిషనర్ చిరంజీవి,కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది, పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో "శుక్రవారం సభ"



**చొప్పదండి, జనవరి 24(ప్రజా జ్యోతి):**

చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామ పరిధిలోని నోముల రాజయ్య పల్లి అంగన్వాడి కేంద్రంలో "శుక్రవారంసభ" నిర్వహించారు. పిల్లలకు పౌష్టికాహారం, గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మహిళలు వినియోగించుకోవాలన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పిల్లలకు ఆరోగ్య పరీక్షలు, బాలామృతం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్త మంజుల అంగన్వాడి టీచర్ కడారి సరోజన తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఐపీఎస్ పాఠశాల విద్యార్థికి అభినందన



**సుల్తానాబాద్, జనవరి 24 ( ప్రజా జ్యోతి ):**

జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన ఐపిఎస్ పాఠశాల విద్యార్థిని అభినందించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు,ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు. ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ టేబుల్ టెన్నిస్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు సుల్తానాబాద్ పట్టణంలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఏడవ తరగతి చదువుతున్న ఎం సంప్రీత్ ఎంపికయ్యాడు. ఫిబ్రవరి మధ్యప్రదేశ్ ఇండోర్ లో జరిగే జాతీయస్థాయి పోటీలలో తెలంగాణ నుంచి సంప్రీత్ పాల్గొననున్నాడు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు కోడం అజయ్,ప్రధాన కార్యదర్శి బొల్లి సత్యనారాయణ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని కలవగా ఎమ్మెల్యే విజయ రమణారావు, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు విద్యార్థిని సంప్రీత్ ను అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు పల్ల సురేష్, కోశాధికారి గోపి కృష్ణ, సహాయ కార్యదర్శి ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడిలో బాలికల దినోత్సవం



**రామగిరి, జనవరి 24 (ప్రజాజ్యోతి):**

రామగిరి మండలం వెంకట్రావు పల్లె అంగన్ వాడి-1 సెంటర్ లో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ పల్లె అనిత మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారం వాళ్ళని సూచించారు. చిన్నపిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. లబ్ధిదారులంతా ప్రతి ఇంటిలో ఒక మొక్క నాటాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ హేమలత పాల్గొన్నారు.


## ప్రజా ఆదరణ పొందిన మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు విగ్రహావిష్కరణ

### అధిక సంఖ్యలో పాల్గొన్న అభిమానులు నాయకులు కార్యకర్తలు

**సుల్తానాబాద్ జనవరి 24(ప్రజా జ్యోతి)**

ప్రజల ఆదరణ అభిమానం పొందిన మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు కాంస్య విగ్రహాన్ని సుల్తానాబాద్ పట్టణంలోని మున్సిపల్ చౌరస్తా వద్ద పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని శుక్రవారం తన కుటుంబ సభ్యులతో కలిసి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు తో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు అనంతరం వారి సేవలను గుర్తుకు చేసి ఘన నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు స్వర్గీయ బిరుదు రాజమల్లు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని అనంతరం స్థానిక సాయిరాం గార్డెన్ లో ఏర్పాటు చేసిన సంతాప వర్ధంతి సభలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు,, మాజీ ఎమ్మెల్యేలు చందుపట్ల రాంరెడ్డి,





కోరుకంటి చందర్ గార్లతో, కాంగ్రెస్ నాయకులతో బిరుదు కుటుంబ సభ్యులతో కలిసి బిరుదు రాజమల్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేస్తే ఎంత ఆదరణ ఉంటుందో ఒక్కసారి మాత్రమే ఎమ్మెల్యేగా ఉన్న రాజమల్లుకు అంత ప్రజాదరణ ఉండటం ఆయన వ్యక్తిత్వానికి అద్దం పడుతుందన్నారు. రాజమల్లు రాజకీయంగా ఎన్నో ఒడిదొడుగులకు గురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో నిలబడి కడదాకా ప్రజల్లో ప్రజల మనిషిగా రాణించాడని గుర్తుకు చేశారు. ఆయన మన మధ్య లేకున్నా ఆయన ఆలోచనలను అనుసరిస్తామన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మాజీ పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ , సుల్తానాబాద్ మార్కెట్ కమిటీల చైర్మన్ లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కార్యక్రమ ఆహ్వాన కమిటీ సభ్యులు గోపగాని సారయ్య గౌడ్, సాయిరి మహేందర్, ముస్త్యాల రవీందర్, కోఆర్డినేటర్ కందుకూరి ప్రకాష్ రావు, మరియు సయ్యద్ మస్రత్, ఉప్పు రాజు, నూగిళ్ళ మల్లయ్య, ఆకుల నర్సయ్య,దానాయక్ దామోదర్ రావు,చిలుక సతీష్, వేగోళం అబ్బాయ్య గౌడ్ సమా రాజేశ్వర్ రెడ్డి, గజనవేణి సదయ్య, , బొజ్జ శ్రీనివాస్, కడర్ల శ్రీనివాస్, తో పాటు అభిమానులు కార్యకర్తలు పలువురు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి కట్టర్ పబ్లిక్ మీటింగ్ కు తరలివెళ్లిన తిమ్మాపూర్ బిజెపి శ్రేణులు

**కరీంనగర్ బ్యూరో, జనవరి 24, (ప్రజాజ్యోతి)**

కేంద్ర పట్టణాభివృద్ధిద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ శుక్రవారం రోజున కరీంనగర్లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమాల అనంతరం హౌసింగ్ బోర్డ్ లో ఏర్పాటుచేసిన పబ్లిక్ మీటింగ్ కు తిమ్మాపూర్ మండలం బిజెపి శ్రేణులు తరలి వెళ్లారు. తి మ్మాపూర్ లోని జ్యోతిష్మతి కళాశాల నుండి భారీ వాహన ర్యాలీతో కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ పబ్లిక్ మీటింగ్ కు తిమ్మాపూర్ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఇట్టి వాహన ర్యాలీని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గడ్డం అరుణ్, తిమ్మాపూర్ మం డల ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాలమోహన్ లు జెండా ఊ పి ప్రారంభించారు. ఇట్టి వాహన



ర్యాలీలో తిమ్మాపూర్ మండల నాయకులు జిల్లా ఈసీ మెంబర్ బూట్ల శ్రీనివాస్ ,ఓ బి సి మండల అధ్యక్షులు దురుశెట్టి రమేష్ , బిజెపి మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి,బీజేవైఎం జిల్లా ఈసీ మెంబర్ బండి సాగర్, బీజేవైఎంమండల ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ , అన్నాడి రమణారెడ్డి, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వీడ్కోలు సమావేశానికి హాజరుకానున్న ఎమ్మెల్యే

**చొప్పదండి, జనవరి 24 ( ప్రజా జ్యోతి ):**

చొప్పదండిలో శనివారం పలు కార్యక్రమాల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొంటారు. ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ వీడ్కోలు సమావేశానికి హాజరవుతారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు పట్టణంలోని పలు వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. నాయకులు కార్యకర్తలు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, నిజానపురం చందు కోరారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్



**రామగిరి, జనవరి 24 (ప్రజాజ్యోతి):**

మ ండ ల ంలోని ఆదివారం పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ మైదం భారతి - వరప్రసాద్ తల్లి మైదం లలితమ్మ ఇటీవల అ నారోగ్యంతో మృతి చెందగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ గురువారం పరమర్శించి, చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యకులు రొడ్డ బాపన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల సమ్మయ్య, ఎరుకల బాపురావు, వేపచెట్టు రాజేశం, నర్సింగ్ రావు, మైదం బుచ్చయ్య, అట్టే తిరుపతి రెడ్డి, మెండే ఓదెలు, ఎలువక కొమరయ్య, పొన్నం సత్యనారాయణ, రామచందర్, లింగయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికల సాధికారత విద్యతోనే సాధ్యం

### - లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటీనరికాలనీ



**రామగిరి, జనవరి 24 (ప్రజాజ్యోతి):**

బాలికల సాధికారత విద్యతోనే సాధ్యమని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటీనరికాలనీ ప్రతినిధి మేకల మారుతీ అన్నారు. మండలంలోని పన్నూర్ గ్రామంలో గల క స్తూర్బా పాఠశాలలో జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా నిర్వహించి న చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు గురువారం అయన బహుమతులు అందజేశారు. జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి లయన్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ప్రతినిధి మేకల మారుతి యాదవ్ పాల్గొని విజేత కొలిపాక అక్షయకు బహుమతి అందజేశారు. మాట్లాడుతూ సమాజం లో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని, మహిళా సాధికారతతో కుటుంబాలు ఉన్నతంగా ఎదిగి, తద్వారా దేశ స్థితిగతు లు శక్తివంతమవుతాయి అన్నారు. మహిళల సాధికారతకు లయన్స్ క్లబ్ తోడ్పాటు అందిస్తుందన్నారు.యస్ ఒ మంజుల, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సహకార సంవత్సర ప్రారంభోత్సవ కార్యక్రమం

★ వివరాలు వెల్లడించిన డాక్టర్ యస్.ఎల్.ఎన్.టి శ్రీనివాస్

*కరీంనగర్ జనవరి 24 (ప్రజా జ్యోతి)*





ముంబై లో అంతర్జాతీయ సహకార దినోత్సవ ప్రారంభం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా అమిత్ షా, కేంద్ర హోమ్ సహకార మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానములో భాగంగా సహకార సంఘంలో ఆర్థిక బలోపేతం కావడానికి కేంద్ర సహకార మంత్రి శాఖ వివిధ విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటున్నదని వాటి అమలు ద్వారా సహకార సంఘములు ఆర్థిక వనరులను పెంపొందించుకుని సభ్యుల అవసరాలు మేరకు పనిచేయవలసిన అవసరం ఉన్నదని ముఖ్యంగా సంఘం నిర్వహణ ఆర్థిక క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించవలసిన అవసరం ఉన్నదని,సహకారం ద్వారా ఆర్థిక సమృద్ధి అనే నినాదంలో భాగంగా,సహకార సంఘముల ఆర్థిక బలోపేతానికి భాగంగా కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ నాబార్డ్ ద్వారా దేశవ్యాప్తంగా ఒకే సింగిల్ నేషనల్ సాఫ్ట్వేర్ నెట్వర్క్ ద్వారా 67వేల సహకార సంఘాలలో కంప్యూటర్ కారణ చేపట్టడం జరిగిందన్నారు.ఈ కంప్యూటర్ కరుణ ద్వారా సంఘముల వ్యాపార లావాదేవీలలో పారదర్శకత జవాబుదారీతనం తీసుకురావడం ద్వారా సంఘ సభ్యులకు సకాలంలో అందించడం జరుగుతుంది. వీటి అమలకు రాష్ట్రాలకి 652.70 కోట్లు, 140.92 కోట్లు నాభార్డ్ కి కేంద్ర ప్రభుత్వం అందించడం జరిగిందని అమిత్ షా చెప్పినట్లు తెలిపారు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కామన్ సర్వీస్ సెంటర్స్ గా దేశవ్యాప్తంగా అన్ని సహకార సంఘాలలో కంప్యూటరీకరణ అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగినదని అమిత్ షా తెలియచేసారు.దేశవ్యాప్తంగా సహకార వ్యవస్థ విస్తరణలో భాగంగా కేంద్రీయ సహకార మంత్రిత్వ శాఖ తీసుకున్న మరో ముఖ్యమైన నిర్ణయం జాతీయ స్థాయిలో మూడు జాతీయ సహకార సమస్యలను ఏర్పాటు చేయటం జరిగిందని అమిత్ షా పేర్కొన్నట్లు శ్రీనివాస్ తెలిపారు.

# మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరండి

– ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య విజ్ఞప్తి

*మల్లాపూర్ జనవరి 24,ప్రజాజ్యోతి:*



మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే పేద, మధ్య తరగతి విద్యార్థులు చేరాలని, అప్పుడే వారికి న్యాయం జరుగుతుందని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.మల్లాపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం అడ్మిషన్ల కోసం మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కళాశాలలో గ్రంథాలయం,జాతీయ సేవా పథకం,అన్ని సబ్జెక్టులను బోధించే ఉపన్యాసకులు వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.జిజ్ఞాస,వ్యాస రచన,క్రీడలు,ఉన్నత విద్య తదితర రంగాల్లో విద్యార్థులు కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చారని అన్నారు.విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయటానికి కళాశాల సిబ్బంది శాయ శక్తులా కృషి చేస్తామని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య స్పష్టంగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న,ఉపన్యాసకులు బిల్ల రాజేందర్,మనోజ్ కుమార్, గట్టయ్య, అంజయ్య,శ్రీకాంత్, సత్తయ్య తదితరులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, సంతోష్,రాజేష్ పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పాల్గొన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

*జగిత్యాల, జనవరి 24,(ప్రజాజ్యోతి)*



జగిత్యాల నియోజకవర్గంలోని సారంగాపూర్ మండలం లక్ష్మీదేవి పల్లె గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ కార్యక్రమంలోఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన రైతుకు అండ గా నిలిచే ప్రభుత్వం అన్నారు .రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. దేశంలో ఎక్కడ లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చే సిందని అన్నారు.జనవరి 26 నుండి ప్రతి సాగు చేసే యోగ్యం ఉన్న భూ మికి ప్రతి రైతుకు రైతు భరోసా ప్రభు త్వం కల్పిస్తుందని అన్నారు.గత ప్రభు త్వం పంటకి 5000 ఇస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం 6000 రూపాయలు పంటకు రైతు భరోసా కల్పియాలని జనవరి 26 నుండి రైతు భరో సా రైతులకు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.రైతాంగంతో పాటు రైతు కూలీలకు 12 వేల రూపాయలు ఆత్మీయ భరోసా ప్రభుత్వం అందిస్తుందని పే ర్కొన్నారు.గత ప్రభుత్వంలో ఒక్క రేష న్ కార్డు ఇవ్వలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డ్ కల్పిస్తుంది అన్నారు.లిస్టులో పేరు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని మళ్లీ దరఖాస్తు చేసుకున్న వారికి అర్హత ఉన్న వారికి వస్తుంది అని అన్నారు ఇందిరమ్మ ఇల్లు ఎంపిక ఇ ల్లు లేని నిరుపేదలకు గుడిసెలు ఉన్నవారికి వికలాంగులకు ఒంటరి మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.ఇల్లు ఉ న్న వారిని అనార్హులను ఎంపిక చేస్తే దానికి అధికారులే బాధ్యులు వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ టీ ప్రారంభించి న ఉచిత బస్సు 200 యూనిట్ల విద్యుత్ మరి యు సబ్సిడీ గ్యాస్ అంశాలు మాట్లాడారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల రూరల్, జనవరి 24,(ప్రజా జ్యోతి)*



జగిత్యాల పట్టణ 47 వ వార్డు లో 30 లక్షలతో,48వ వార్డులో 40 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,స్థానిక కౌన్సిలర్ లు చాంద్ పాషా, దేవేందర్ నాయక్, ఏఈ శరన్,వార్డు నాయకులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

**సుమారు మూడు లక్షల విలువగల వస్తువులు దగ్ధం**

**ప్రభుత్వం తరపున ఆదుకోవాలని వేడుకుంటున్న కుటుంబం**



*సుల్తానాబాద్, జనవరి 24 ( ప్రజా జ్యోతి ):*

మండలంలోని కొదురుపాక గ్రామంలో ప్రమాదవశాత్తు కల్లే పల్లి కనకయ్య ఇల్లు అగ్నికి ఆహుతి అయిపోయింది. గ్రామానికి చెందిన కనకయ్య పనుల నిమిత్తం బయటికి వెళ్ళగా మధ్యాహ్న సమయంలో ఇంట్లో మంటలు చెరగడంతో ఇల్లు పూర్తిగా కాలిపోయింది స్థానికులు పెద్దపల్లి అ గ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చే రుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అర వేశారు నిరుపేద కుటుంబానికి చెం దిన కనకయ్య గృహం పూర్తిగా కాలిపోవడంతో ఇంట్లో ఉన్న దాదాపు 3 ల క్షల విలువగల వస్తువులు పూర్తిగా కాలిపోయాయని ప్రభుత్వపరంగా కనక య్యను ఆదుకోవాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత భూషణ వేణి రాజ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. అధికారులు కూడా ఘటన స్థలాన్ని పరిశీలించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం

– రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



*మల్లాపూర్ జనవరి 24,ప్రజాజ్యోతి:*

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో గ్రామ సభలు నిర్వహిస్తున్నది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల్లో భాగంగా శుక్రవారం మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో జువ్వాడి కృష్ణారావు గ్రామసభలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ఎంపివో జగదీష్,పంచాయతీ కార్యదర్శి అశోక్, ప్రభుత్వ అధికారులు, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాలసాని ప్రణయ్,విడిసి మాజీ చైర్మన్ కంది బుచ్చిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు చిన్నారెడ్డి, కొత్తపెల్లి రాజేందర్, కొత్తపెల్లి రాజారెడ్డి, గడ్డం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేయాలి

*కొడిమ్యాల,జనవరి 24,(ప్రజాజ్యోతి):*




అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేయాలని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు బండ నర్సింహారెడ్డి అన్నాడు.శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామసభల పేరున కాలయాపన చేయడం తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ముందుకెళ్లడం లేదని విమర్శించారు.ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరుగ్యారంటీలు చిత్తశుద్ధితో అమలు చేయకుండా ప్రజాపాలన,గ్రామసభలంటూ ప్రజల దృష్టిని మరల్చేందుకే ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఇప్పటికైనా అర్హులందరికీ సంక్షే మ పథకాలు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ కి సత్కారం

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసిన మాల సంఘం యూత్ నాయకులు



**జగిత్యాల రూరల్, జనవరి24, (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లా మాల యూత్ ఆధ్వర్యంలో ఈ రోజు దావ వసంత సురేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి 75 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రపంచంలోనే అతి పెద్దదైన 125 అడుగుల కాంస్య బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కెసిఆర్ హైదరాబాద్ లో ఏర్పాటు చేశారని అన్నారు.అంబేద్కర్ ఆశయాలు ఆలోచనలకు అనుగుణంగా ప్రతి గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందని అన్నారు.సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగిపోయి పేద బడుగు బలహీన వర్గాలు జీవితాలు బాగుపడిన రోజు అంబేద్కర్ నిజమైన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాల సంఘం యూత్ నాయకులు జిల్లా అధ్యక్షులు మల్ల నరేందర్, మండల అధ్యక్షులు కోడిపెల్లి సురేష్, గౌతమ్, నాయకులు హరీష్ తదితరులు ఉన్నారు.

## గ్రామ సభలో ఫ్లెక్సీని చించేసిన బిఆర్ఎస్ నాయకులు

### – ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఫోటో లేదని వాగ్వాదం
### – నాయకులు సరే... కార్యకర్తల మధ్య రగడ



**మల్లాపూర్ జనవరి 24, (ప్రజాజ్యోతి):** మండలంలో నాలుగవ రోజు గ్రామసభలు కొనసాగుతుండగా మల్లాపూర్ గ్రామసభ తహసీల్దార్ వీర్ సింగ్ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామసభ కి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు లు పాల్గొన్నారు. కాగా అధికారులు ప్రోటోకాల్ ని విస్మరించి గ్రామ సభలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఫోటో లేదని కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అధికారులు ప్రోటోకాల్ ని విశ్వసించి స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చిత్రపటాన్ని ఫ్లెక్సీలో ఏర్పాటు చేయలేదని ఫ్లెక్సీని బిఆర్ఎస్ నాయకులు చించేసారు. దీంతో ఇరు పార్టీ నాయకుల మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. పోలీసులు కలగజేసుకొని ఇరు పార్టీల నాయకులను శాంత పరిచి గ్రామసభను కొనసాగేలా చేశారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం:ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కొడిమ్యాల,జనవరి 24,(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని కొనాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త దుమాల నర్సయ్యకు ప్రమాదశాత్తు కాలు విరుగగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం తన ఇంటికి వెళ్లి పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చాడు.ఆయన వెంట నాయకులు చిలివేరి నారాయణ,మహిపాల్ రెడ్డి, ముత్యం శంకర్,గోల్కొండ రాజు తదితరులున్నారు.

# గ్రామ సభలో ఆత్మహత్యాయత్నం చేసిన మాజీ సర్పంచ్









**మల్లాపూర్ జనవరి 24, ప్రజాజ్యోతి:** మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో మండల తహసిల్దార్ వీర్ సింగ్ ఆధ్వర్యంలో గ్రామసభ జరుగుతుండగా, గ్రామ మాజీ సర్పంచ్ నాగరాజ్ ఒంటిపై కిరోషిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నం కలకలాన్ని రేపింది. కాంగ్రెస్ ప్రభుత్వం పదవిలోకి వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ పెండింగ్ బిల్లులను అందించడంలో విఫలమైందని, తాజా మాజీ సర్పంచ్ చేసిన పనులకు రూ.18 లక్షల బిల్లులు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించడం లేదని ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. నాగరాజును పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## శ్రీనివాస ఆంజనేయ భవాని శంకర దేవాలయ హుండీ లెక్కింపు

**జగిత్యాల బ్యూరో జనవరి 24 ప్రజా జ్యోతి:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ శ్రీనివాస ఆంజనేయ భవాని శంకర దేవాలయంలో శుక్రవారం రోజున హుండీ లెక్కింపు చేశారు. ఈ హుండీ లెక్కింపులో రూపాయలు 4,25,793, సమకూరినట్లు ఆలయ ఈవో రంగు రవి కిషన్ , పర్యవేక్షణ అధికారి ఆర్.సుజాత పెద్దపల్లి డివిజన్ తెలిపారు హుండీలో లెక్కింపులో ఫౌండర్ ట్రస్టీలు మంచాల రాంగోపాల్,బాశెట్టి లవకుమార్,గౌరిశెట్టి రాజు అర్చకులు మేడిపల్లి రాజన్న శర్మ ఆలయ సిబ్బంది భక్తి బృందం పాల్గొన్నారు.



# పార్కుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

### పార్కులలో ఆహ్లాద వాతావరణం
### మార్కులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి
### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్





**జగిత్యాల బ్యూరో, జనవరి 24 ప్రజాజ్యోతి:** పార్కులు ఆహ్లాద వాతావరణాన్ని ఏర్పాటు చేస్తున్న అర్బన్ అటవీ పార్కు అంబారీ పెట్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు పచ్చదనంతో కూడిన ఆహ్లాదాన్ని పంచుతుందని అన్నారు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట గ్రామంలో 2 కోట్ల రూపాయలతో చేపట్టిన అర్బన్ ఫారెస్ట్ పార్క్ ను కలెక్టర్ సత్యప్రసాద్ , సీసీఎఫ్ బాసర సర్కిల్ శర్వానంద్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్బన్ అడవి పార్క్ తో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని నేటి ఒత్తిడి తో కూడిన జీవన విధానంలో పార్కుల ఏర్పాటు అత్యంత ఆవశ్యకం అన్నారు. అర్బన్ పార్కులో కుటుంబంతో కలిసి వచ్చి ఉల్లాసంగా గడపడానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. జగిత్యాల పట్టణానికి అతి దగ్గరలో 400 ఎకరాలలో అటవీ ప్రాంతం విస్తరించి ఉందని అన్నారు. అంబారీ పెట్ వెంకటేశ్వర ఆలయం, పక్కనే పార్కు,రైల్వే స్టేషన్ ఉండడం ప్రాంతం ప్రత్యేకత అన్నారు. రాబోయే రోజుల్లో అర్బన్ పార్కు టూరిస్ట్ ప్లేస్ హబ్ గా మారడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ రవి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కమిషనర్ చిరంజీవి, మాజీ సర్పంచ్ గోడిసెల గంగాధర్, ఉప సర్పంచ్ నారాయణ, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, అటవీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.